# అచ్చిరాని వాకింగ్

- ఇలపావులూరి మురళీమోహనరావు

"ఈమధ్య నా ఆరోగ్యంలో ఏదో మార్పు వచ్చిందోయ్. చీటికి మాటికి నీరసం, గుండెదడ, చెమటలు పట్టడం..." భార్యతో చెబుతున్నాడు వెంకట్రావు.

"ఫార్టీప్లస్‌లో పడ్డారు కదా! సహజం. ఒకసారి చెకప్ చేయించండి" అన్నది సుందరి.

"అయితే మాత్రం? మా తాతకు ఎనభైఏళ్ళు. అయినా గుండు ముక్కలా ఉంటాడు. అడ్డెడు బియ్యపన్నం లాగిస్తాడు. కిలో కందిపప్పు పావుకిలో నెయ్యితో లాగిస్తాడు. గిన్నెడు పులుసు జుర్రుకుంటాడు. చద్దెన్నంలో ఆవకాయ కలిపాడంటే ఆ ఎరుపు చూసి ఎరుపే ఝడుసుకుంటుంది. రెండు కళ్ళూ గాజుగోళాల్లా ఉంటాయి. అంగవేశాడంటే ఆరడుగుల దూరం పడుతుంది. రాత్రి పదిగంటలు కాగానే నెత్తిన గుడ్డ కప్పుకుని రెండు మైళ్ళ దూరంలో ఉన్న పొరుగూరులోని ఒక గుడిసెకు నడుచుకుంటూ వెళ్ళి మళ్ళీ తెల్లారేసరికి బామ్మకు అనుమానం రాకుండా ఇంట్లో ఉండేవాడు." అన్నాడు.

"హు.. ఈ సంగతి మిమ్మల్ని పెళ్ళి చేసుకోక ముందు తెలిస్తే బాగుండేది."

"తెలిస్తే ఏం చేసే దానివి?"

"హాయిగా ఆ ఆరోగ్యవంతుడిని చేసుకునుండే దానిని."

"నోర్ముయ్... పరిహాసానికి హద్దుండాలి."

"లేకపోతే ఏంటి? నలభయ్యొచ్చాయో లేదో అప్పుడే నీరసాలు ఆయాసాలు. నాలుగు మెతుకులు ఎక్కువ తింటే పొట్ట ఉబ్బరం. పులుపు తింటే గ్యాస్. కారం తింటే కడుపులో మంట. అంతా నా ప్రారబ్ధం. త్వరగా వెళ్ళి డాక్టరుకు చూపించండి."

"డాక్టరు దగ్గరకెళ్తే వాడేం చెబుతాడో?"

"వాడేం చెబుతాడో అని ఇక్కడ కళ్ళెగరేస్తే ఏం లాభం? నా ఉద్దేశ్యంలో మీకు శరీర శ్రమ తగ్గింది."

"నాకు శ్రమ తగ్గడమేంటి? ఆఫీసులో చచ్చే పని!"

"కూర్చుని చేసే పని ఒక పనేనా?"

"అయితే ఎగురుతూ చెయ్యమంటావా?"

"మీతో వాదించే ఓపిక నాకు లేదు. సాయంత్రం త్వరగా రండి. డాక్టర్ దగ్గరకు వెళ్దాం" అన్నది సుందరి.

* * *

ఆరు గంటలకు ఇద్దరూ రామారావు క్లినిక్‌కు వెళ్ళారు. డాక్టర్ రామారావు సిటీలో పేరొందిన ఫిజీషియన్. నగరంలో ఆయనకు ఎనిమిది చోట్ల క్లినిక్కులున్నాయి. ఒక్కోదాంట్లో గంటన్నర ఉంటాడు. అందరూ ఆయనను మొబైల్ హాస్పిటల్ అంటారు. విష్ణుమూర్తికి కేవలం నాలుగు చేతులే అయితే రామారావుకు ఎనిమిది చేతులంటారు. ఆయన ప్యాంటుకు పదహారు జేబులుంటాయి.

సుందరి, వెంకట్రావు వెళ్ళేసరికి కుర్చీలన్నీ కిటకిటలాడి పోతున్నాయి.

"మైగాడ్... పక్కనున్న థియేటర్లో కూడా ఇంత జనం ఉంటారో లేదో! ఎక్కడికెళ్ళినా జనం జనం జనం! అసలీ జనం లేని ప్రదేశం ఏదైనా ఉందా అని అనుమానం" విసుగ్గా అన్నాడు వెంకట్రావు.

"ఎందుకులేదు? ఏదైనా కవి సమ్మేళనానికో, పుస్తకావిష్కరణ సభకో వెళ్ళండి. పిట్టపురుగుంటే చెప్పుతో కొట్టండి" నవ్వుతూ అన్నది సుందరి.

రాత్రి తొమ్మిది గంటలకు డాక్టర్ దర్శనం దొరికింది.

"కూర్చోండి. మీలో ఎవరు పేషెంట్?" అడిగాడు డాక్టర్.

"నేనేనండీ." చెప్పాడు వెంకట్రావు.

"మీరు నా ముందు కూర్చోండి. అమ్మా.. మీరు దూరంగా కూర్చోండి" చెప్పాడు డాక్టర్.

"ఎందుకు? మీకేమైనా అంటు వ్యాధి ఉందా?" అర్థంకాక అడిగింది సుందరి.

"నో.. నో.. ఆయన కాస్త నోరు విప్పి మాట్లాడాలి కదా. అందుకు." చెప్పాడు డాక్టర్.

"మీకా భయం వద్దులెండి. ఆయనకా భయాలేమీ లేవు." ముఖం చిన్నబుచ్చుకుంది సుందరి.

"చెప్పండి. ఏమిటి మీ సమస్య?"

"నేను మొన్నటిదాకా ఉక్కుముక్కలా ఉండేవాడినండి."

"నేనడిగేది నిన్న మొన్నటి సంగతులు కావు. ఇవాల్టి సంగతి. గాలి పోయిన తరువాత ఎంత పెద్ద బెలూనయినా ముడుచుకుని వేలెడంతవుతుంది."

"ఊరికే ఆయాసం, నీరసం, గుండెదడ..."

"హి.. హి.. హి... ఊరక రావు వ్యాధులు! ఏదో ఉండే ఉంటుంది. మీకేమైనా షుగర్ ప్రోబ్లెమ్ ఉందా?"

"అవునండీ. రేషన్ షాపుల్లో ఆర్నెల్లనుంచీ దొరకడం లేదు. దానికీ దీనికీ ఏం లింకుంది?"

"నేను చెప్పేది ఆ షుగర్ గురించి కాదు. మీ వంట్లోనే జీవితానికి సరిపడా షుగరుండుంటుంది. ఈ పరీక్షలు చేయించుకుని రేపురండి. నా ఫీజు రెండొందలివ్వండి" ప్రిస్క్రిప్షనిచ్చాడు డాక్టర్.

మర్నాడు రిపోర్టులు తీసుకుని డాక్టర్ దగ్గరకెళ్ళారు. రిపోర్టులు చదివిన డాక్టర్ ముఖం సూర్యబింబంలా వెలిగింది.

"వెరీగుడ్.. మీకు షుగర్ బాగా ఉంది. మా భాషలో దీన్ని డయాబిటీస్ అంటారు. అచ్చ తెలుగులో మధుమేహం అంటారు. పల్లెటూర్లలో చక్కెరవ్యాధి అంటారు. తమిళంలో..." చెబుతున్నాడు డాక్టర్.

"ఏ భాషలో ఏమంటే నాకెందుకు? నాకు షుగరుంది" ముఖం దిగాలుగా పెట్టాడు వెంకట్రావు.

"విచారించకండి. ఒక వయసొచ్చాక ఇవి సహజం. మీరు ఏభైకి దగ్గరనుకుంటాను."

షుగరున్నదన్న దానికంటే తాను ఏభై ఏళ్ళ వాడిలా కనిపిస్తున్నానా అన్న బాధ అధికమైంది వెంకట్రావుకు.

"లేదండీ. మొన్నే నలభై నిండాయి. అప్పుడే రావాలా ఈ పాడు జబ్బు నాకు?"

"కల్తీ కాలం. గర్భస్థ పిండాలకే ఆపరేషన్స్ చేస్తున్న కాలమిది. అయినా కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఈ షుగర్ మీ పాలిట వరంలా మారు

తుంది.''

"ఏం చెయ్యాలో చెప్పండి.''

"ఇక నుంచీ మీరు అన్నం తగ్గించి పుల్కాలు తినాలి. స్వీట్లు పనికిరావు. కాఫీ, టీ, సిగరెట్లు పనికిరావు. దుంపకూరలు, మసాలా ఫుడ్సు తినరాదు. వీలైనంత వరకూ జొన్నన్నం, సంకటి తినాలి.''

డీలా పడిపోయాడు వెంకట్రావు. అది చూసి డాక్టర్ మహదానందం పొందాడు. తిరిగి కొనసాగించాడు.

"కొవ్వు పదార్థాలు తినరాదు. ఆయిల్ ఫుడ్ తినరాదు. డాల్డా, నెయ్యి మానెయ్యాలి. చికెన్లు మటన్లు మర్చిపోవాలి. ఆవకాయ, మాగాయ వంటి మాటలు కలలో కూడా వినరాదు.''

"డాక్టరుగారూ ఏం తినగూడదో చెప్పి నా మైండు తినేబదులు ఏం తినచ్చో చెప్పండి. అవి తప్ప మరోటి ముట్టుకోను.''

"ఏం తినచ్చో ముందే చెప్పాను. పుల్కాలు, జొన్నన్నం.''

"అంటే నా శేష జీవితంలో పుల్కాలు తప్ప మరేమీ తినరాదన్నమాట.''

"అవును. నీళ్ళుకారే దొండ, బెండ, పొట్ల, సొర వంటి కూరలు తినచ్చు. గుప్పెడు మెతుకులతో పల్చటి మజ్జిగన్నం తినచ్చు. అన్నిటికంటే ముఖ్యమైంది వ్యాయామం. రోజూ కనీసం నాలుగు మైళ్ళయినా వాకింగ్ చెయ్యాలి.''

"వాకింగ్ నాకలవాటు లేదు. అయినా వాకింగ్ వల్ల ప్రయోజనముంటుందా?''

"బ్రహ్మాండంగా. నడకవలన శరీరంలోని అన్ని భాగాలు బాగా కదిలి రక్తప్రసరణ బాగుంటుంది. పొల్యూషన్ ఫ్రీ గాలిని పీల్చడంవల్ల ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. ఉదాహరణకు జంతువులను చూడండి. అవి ఎప్పుడూ నడుస్తూనే ఉంటాయి. అందుకే అవి అంత బలంగా ఉంటాయి. నాకు జలుబు చేసిందని ఓ బర్రె, ఓ దున్న, ఓ ఎద్దు చెప్పగా ఎన్నడైనా విన్నారా? నాకు కాళ్ళు నొప్పులని, కీళ్ళనొప్పులని ఓ గాడిద, ఓ గుర్రం చెప్పడం చూశారా? నాకు షుగరొచ్చిందని, బీపీ వచ్చిందని ఏ ఏనుగైనా,





## కవిత రీ-ఎంట్రీ

హీరోయిన్‌గా చేసి, పెళ్లిచేసుకుని వెళ్ళిపోయిన వాళ్ళుంతా ఎప్పుడో ఒకప్పుడు మళ్ళీ తిరిగి వస్తారు. అప్పుడెప్పుడో పెళ్ళిచేసుకుని సింగపూర్ వెళ్ళిపోయిన కవిత మళ్ళీ రీ-ఎంట్రీ ఇచ్చింది ఇటీవల. వాళ్ళాయనకి రాజమండ్రిలో బిజినెస్ పని రావడంతో సింగపూర్ నుండి మూట, ముల్లె సర్దుకుని వచ్చి ఇక్కడ సెటిలై అమ్మ, అక్క, వదిన పాత్రలకి సై అంటోంది. హెవీ పర్సనాల్టీ కనుక బాధలేదు. ఆ పాత్రలకి సూటయిపోతుంది. డబ్బుకి డబ్బు, పేరుకి పేరు, టైమ్ పాస్, గ్లామర్. అందుకే రీఎంట్రీలు. అవే లాగూ లేకుండా వుంటే సాగదీసే డైలీ టీ.వీ. సీరియల్స్ ఎలానూ వున్నాయి. ఎపిసోడ్స్ లెక్కనో, గుత్తగానో మాట్లాడేసుకుని ఇండస్ట్రీలో సెటిలైపోయింది. తెలివంటే అదేమరి!

— శశి

ఖడ్గమృగమైనా చెప్పాయా? నాకు కళ్ళ జబ్బుందని కోతులు, కుక్కలు ఎప్పుడైనా అన్నాయా? కారణం... వాకింగ్. నడకలో అంత ఆరోగ్యం ఉంది. అందువల్ల మీరు ఉదయం నాలుగు గంటలకు నిద్రలేచి నాలుగు మైళ్ళయినా నడవండి. రోజూ ఈ టాబ్లెట్స్ వాడండి.'' అన్నాడు డాక్టర్.

దంపతులిద్దరూ లేచారు.

"నా ఫీజు రెండొందలిచ్చి నడవండి'' చెప్పాడు డాక్టర్.

"నిన్న ఇచ్చాంగా'' అన్నాడు వెంకట్రావు ఆశ్చర్యంగా.

"హి.. హి.. హి.. భలేవారు! ఒకసారిచ్చిన ఫీజుతో జీవితాంతం ఫ్రీగా చూసేట్లయితే ఇక మేము పార్కుల్లో తిరుగుతూ వల్లీలమ్ముకోవాల్సిందే. ఉదాహరణకు... మీరు ఒకసారి టిక్కెట్లు కొనుక్కుని ఒక సినిమా చూశారనుకోండి. ఆ సినిమా బాగుండి మర్నాడు అదే సినిమాకెళ్ళి టిక్కెట్టు నిన్న కొన్నాం కదా అంటే గేటువాడు లోపలికెళ్ళనిస్తాడా? ఇదీ అంతే'' అన్నాడు డాక్టర్ నవ్వుతూ.

డాక్టర్ని మనసులోనే బండబూతులు తిట్టుకుని ఫీజిచ్చి బయటపడ్డారిద్దరూ.

★ ★ ★

"నేను రేపటినుంచీ వాకింగ్ చెయ్యాలనుకుంటున్నాను. నాలుగు గంటలకల్లా నన్ను నిద్ర లేపు.'' పడుకోబోయేముందు సుందరితో చెప్పాడు వెంకట్రావు.

"మిమ్మల్ని నాలుగు గంటలకు లేపాలంటే మూడు ఏళ్లకి నన్నెవరైనా లేపాలి. మీరు లేపుతారా?'' అన్నది సుందరి.

"ఏడ్చినట్లుంది. తెల్లవారుఝామున నాకు మెలకువ రాదని తెలీదూ?''

"నాకుమాత్రం ఎలా వస్తుందట? నా జీవితంలో ఏనాడూ అంత పెందలాడే లేచెరుగను. పొండు మీ వరకే వినపడేట్లు అలారం పెట్టుకోండి. నన్ను మాత్రం లేపద్దు.''

"నువ్వు కూడా రారాదూ?''




"ఈ షుగర్లు బీపీలు మా ఇంటా వంటా లేవు. నేను రాలేను. నావల్ల కాదు. అన్నట్లు... మీరు వాకింగ్‌కెళ్ళే ముందు కాస్త ఫిల్టర్ వేసిపోండి. మీరు రాగానే ఇద్దరం తాగుదాం.''

"సరే! ఇదో పనిష్మెంటా?'' విసుక్కున్నాడు వెంకట్రావు ముసుగుతంతూ.

నాలుగు గంటలకు నిద్రలేచాడు వెంకట్రావు. ముఖం కడిగాడు. కాఫీ ఫిల్టర్ వేసి వీధిలోకొచ్చాడు.

కాలనీ అంతా ప్రశాంతంగా నిద్రపోతున్నది. ఆరోజు అమావాస్య కావడంతో ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌వారు కూడా వీధి దీపాలు వెయ్యడం మర్చిపోయారు. కన్ను పొడుచుకున్నా ఏమీ కనిపించడంలేదు.

తెలిసిన వీధులే కదాని గుడ్డివాడిలా మెల్లగా నడుస్తున్నాడు. పది నిముషాలు నడిచిన తరువాత జరగరానిది జరిగింది. రోడ్డుమీద ఎవరో అరటితొక్క వేస్తే దానిమీద కాలువేశాడు.

అంతే!

జర్రున జారడం జారడం నడుము వరకూ చీలిపోయిందేమో అన్నంత విసురుగా జారి గావుకేక పెట్టాడు. ఆ సమయంలో ఎవ్వరూ లేక, లేవలేక, లేపేవారు లేక వెంకట్రావు కేకలు గాలిలో కలిసిపోతున్నాయి. దాదాపు గంట తరువాత కొంతమంది వాకింగ్ చేస్తూ అటువచ్చారు.

"ఎవడో తాగుబోతు వెధవ! తెల్లారక ముందే పీకలదాకా తాగి రోడ్డుమీద పడ్డాడు. ఎవడో ఏదో లారీకింద పడతాడు. పదండి. మన దారిన మనం పోదాం.'' అన్నదో స్త్రీ కంఠం.

వెంకట్రావుకు బాధేసింది.

"తాగుబోతును కాదు బాబూ... కాలుజారి పడ్డాను. రక్షించండి'' నీరసంగా అరిచాడు.

ఇద్దరు మగాళ్ళు వచ్చి వెంకట్రావును లేపారు.

"అరె! వెంకట్రావుగారూ.. మీరా? ఇంత తెల్లవారు ఝామునే మీరు మందుకొట్టి రోడ్డుమీద పడటం బాగుందా?'' అడిగిందొకామె.

"నా జన్మలో ఇంతవరకూ కూల్‌డ్రింక్ కూడా తాగి ఎరుగను. ఇక మందు సంగతి నాకేం తెలుస్తుంది. మీలాగే వాకింగ్ చేస్తూ అరటితొక్క మీద కాలువేసి జారిపడ్డాను. పుణ్యం ఉంటుంది నన్ను కొంచెం మా ఇంటి దగ్గర దింపండి'' బ్రతిమాలాడు వెంకట్రావు.

పది నిముషాల తరువాత ఎవరో ప్యాసెంజర్లతో ఒక ఆటో వచ్చింది. వాళ్ళను దింపి పది నిముషాల తరువాత వచ్చాడు ఆటోవాలా. ఇద్దరు వ్యక్తులు వెంకట్రావును ఆటోలో కుదేసి ఇంటికి చేర్చారు.

"ఇదేంటి? హాయిగా వాకింగ్ చేసొస్తానని వెళ్ళి మూలుగుతూ ఆటోలో ఇంటికొచ్చారు? కొంపదీసి ఏదైనా లారీ గుద్దిందా?'' శోకాలు పెట్టింది సుందరి.

"పొద్దున్నే అప్రాచ్యపు మాటలు మాట్లాడకు. తథాస్తు దేవతలు తిరుగుతుంటారు.'' కోప్ప

ాడు వెంకట్రావు.

"నడుస్తూ అరటి తొక్క మీద కాలేశారమ్మా."

"నా ఉద్దేశ్యంలో నడుము జారి ఉంటుంది."

"నాకు తెలిసినంత వరకు తొడ ఎముక విరిగి ండవచ్చు."

"అరటితొక్క తొక్కి జారితే కనీసం మోకాలిచి ప్పయినా పక్కకు జరుగుతుంది."

"అధాట్టుగా జారడం వలన కొన్ని ఎముకలైనా ట్లి ఉంటాయి." చెప్పసాగారు తోడొచ్చిన ాళ్ళు.

ఆ మాటలు వింటుంటే సీసం కరిగించి చెవుల్లో ోసినట్లైంది వెంకట్రావుకు. సాయం చేసిన వారి ుద కోప్పడటం సభ్యతగా ఉండదని నిగ్రహిం ుకున్నాడు.

"థాంక్సండీ." అన్నాడు పళ్ళు కొరుక్కుంటూ.

"సుందరిగారూ... వెంటనే పుత్తూరు రాజుల ద్దకు తీసుకెళ్ళండి. కొంచెం నొప్పి ఎక్కువగా న్నా ఫీజు తక్కువగా ఉంటుంది. ఆర్థోపెడిక్ ాస్పటల్‌కు తీసుకెళ్తే నొప్పి తక్కువగా అనిపిం నా వాళ్ళు మన ఆర్థిక వ్యవస్థను దెబ్బకొడ ారు." వెళ్తూ సలహా ఇచ్చాడొకాయన.

భర్తను తిడుతూ వేణ్ణీళ్ళ కాపడం పెట్టింది ుందరి.

"వెధవ వాకింగు... వెధవ వాకింగు... వాకింగు య్యడం మీ వల్లేమౌతుంది? డాక్టరు బోడి లహా ఇవ్వడం టింగురంగా అంటూ మీరు యలుదేరడం.. నా ప్రాణాలు తియ్యడానికి కాక ేతే..." వరదలా పోటెత్తింది సుందరి వాగ్ధాటి.

"అబ్బబ్బ... ఆపు నీ వెధవ నస... ఒకపక్క డుం విరిగి ప్రాణాలు కడగట్టి నేను అల్లాడు ంటే... కొంచెం కాఫీ నా ముహాన తగలెయ్... బ్బా... అమ్మా..." విల విల లాడాడు వెంక ావు.

కాఫీ తెచ్చింది సుందరి. ఒక గుక్క నోట్లో పోసు ని తుపుక్కున ఉమ్మేశాడు వెంకట్రావు.

"ఛీ.. ఛీ... ఇది కాఫీయా కాలకూట విషమా?" న్నాడు ముఖాన్ని అసహ్యంగా పెట్టి.

"హుఁ.. డికాక్షన్ వేసింది తమరే... ఆ ఫలసా ుమే ఇది..." లోలోపల నవ్వుకుంటూ అన్నది ుందరి.

బాగా తెల్లవారగానే కేపాల్లోని పుత్తూరు రాజుల వ్యశాలకు వెళ్ళారు. నలుగురు మనుషులు ంకట్రావును పెడరెక్కలు విరిచి పట్టుకున్నారు. ుము నుంచి పాదాల వరకూ గంటపాటు మ్మలాటాడుకుని గట్టిగా సిమెంటు కట్లు ్టారు. ఆ సమయంలో వెంకట్రావు చేసిన ఆర్త దాలు ఇంద్రాది దేవతలకు కూడా వినిపించి ంటాయి. పదిహేను రోజుల తరువాత కట్లు డదీయించుకున్నాడు. రెండు వేలు వదిలాయి.

* * *

"ఈ పదిహేను రోజుల నుంచీ వాకింగ్ ప్రాక్టీస్ తగ్గింది. మళ్ళీ రేపట్నుంచీ మొదలెట్టాలి." అన్నాడు వెంకట్రావు.

"ఈసారైనా కాస్త తెల్లవారిన తరువాత బయలు దేరండి" చెప్పింది సుందరి.

మర్నాడుదయం ఐదింటికి నిద్రలేచి కాలకృ త్యాలు తీర్చుకుని బయలుదేరాడు. స్వచ్ఛమైన చల్లనిగాలి పీలుస్తుంటే ఎంతో హాయిగా ఉంది.

వడివడిగా నడుస్తూ మెయిన్ రోడ్డెక్కాడు. ఎప్పుడూ స్కూటర్ మీద తిరగడం తప్ప నడిచె రగడు వెంకట్రావు. ఇన్నాళ్ళూ తాను గొప్ప ఆనందాన్ని కోల్పోయినట్లు తెలుసుకున్నాడు.

రోడ్డుమీద లారీలు, బస్సులు, భూతాల్లా తిరు గుతున్నాయి. అందువల్ల రోడ్డుకు బాగా ఎడమవై పున నడుస్తున్నాడు.

అక్కడ వెంకటేశ్వరస్వామి వారి గుడి ఉంది. దణ్ణం పెట్టుకోవాలని అటువైపు తిరిగాడు. అక్కడ చిన్న పొరపాటు జరిగింది.

గుడివైపు తిరుగుతున్నపుడు పాదం మడతబడి అక్కడే ఉన్న మూతలేని డ్రెయినేజి గుంటలోకి జారిపడ్డాడు. తనకు తెలియకుండానే ఎనిమిది అడుగుల లోతున్న డ్రెయినేజి కాల్వలో పడ్డాడు. అదృష్టం కొద్దీ అయిదున్నరడుగుల ఎత్తు నీరే ఉంది. వెంకట్రావు పెదవుల క్రింది వరకు మునిగి పోయాడు.

భూగర్భంలోంచి వెంకట్రావు పెడుతున్న కేకలు రోడ్డుమీద వాహనాలలో వెళ్తున్న వారికి వినిపించడం లేదు. కొన్ని బస్సులు, లారీలు మ్యాన్‌హోల్ మీదుగా వెళ్తుండటంతో వెంకట్రా వుకు అంత చలిలోనూ భయంతో చెమటలు పోశాయి.

గంటసేపు భయంకర దుర్గంధాన్ని పీలుస్తూ నరకం అనుభవించిన తరువాత ఆలయ పూజా రులు అటుగా సుప్రభాతం పాడుకుంటూ వచ్చారు. ఉదయం సమయం కావడంతో మురి కినీటి వేగం అధికమౌతూ నీటి ఎత్తు కూడా మెల్లగా పెరుగుతున్నది. రెండు పాదాలు పైకెత్తి బొటనవ్రేళ్ళ మీద నిలుచుని అరుస్తున్నాడు వెంకట్రావు.

పూజారులు గుంటలోకి తొంగి చూశారు.

"అయ్యో బాబూ... ఎక్కడా



## ఆక్టోపస్

ఏంటీ! ఈ తెలివైన ఆక్టోపస్‌ను చూడాలనుకుంటే జర్మనీ వెళ్ళి రావ ల్సిందే! దీని వయసు ఐదు నెలలు. నీళ్ళలో చకచకా ఆడుకుంటూ, స్వేచ్ఛగా వుండే ఈ ఆక్టోపస్‌కు జింకిఫర్ అన్నీ నేర్పిం చాడు కష్టపడి. రంగులు గుర్తుపట్టడం, పీతను జాడీలో వుంచి, స్వయంగా తనే మూత తీసుకుని తినడం, ఎక్వేరియం చుట్టూ విచిత్ర విన్యాసం చేసి, పది సెకడ్లలో ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరుస్తు ఇది చేసే పనులకి అందరూ నోరు వెళ్ళబెడుతున్నారు. అయితే ఇదంతా దాని గొప్పతనం కాదు. దానికి శిక్షణ ఇచ్చిన జింకిఫర్ దేనని ఏకగ్రీవంగా అందరూ చెప్తున్నారు. అభినందించాల్సిందే!

– శశి





## మొరగకుండా!

''ఎవరయ్యా నువ్వు, రోజూ మా కుక్కలకి బిస్కెట్లు తినిపిస్తున్నా వంట... నీకేమిటి లాభం?!'' అడిగాడా ఇంటి ఓనర్.

''అబ్బే, ఏం లేద్సార్. త్వరలో మీ ఇంట్లో దొంగతనానికి రాబోతున్నాను. నన్ను చూసి మొరగకుండా వుంటాయి కదా అని...'' నాలుక్కరుచుకున్నాడా అపరిచి తుడు.

## భయం

''ఏవండీ, ఈదారి చాలా చీకటిగా వుంది. నాకు కొంచెం భయంగా వుంది. మీరు ఏమీ అనుకోకపోతే నాకు తోడుగా కొద్దిదూరం వస్తారా?!'' అడిగాడో బాట సారి ఓ అపరిచిత వ్యక్తిని.

''అమ్మో! చీకటంటే నాకు చాలా భయం. ఈ చీకటికి భయపడే నేను రెండు సంవత్సరాల క్రితం ఆత్మహత్య చేసు కున్నా...''

**- జి.వీరేంద్రబాబు**
(హైదరాబాద్)



చోటు లేనట్లు వైతరణి వంటి ఈ డ్రెయినేజీ గుంటలో నిలుచున్నావేం? సంగీత సాధన చేస్తు న్నావా? లేక దొంగతనం చేసి పోలీసులు వెంటా డుతుంటే ఇక్కడ దాక్కున్నావా?'' అడిగాడో పూజారి.

“నా బొంద.. సంగీత సాధన చెయ్యడానికి ఇదే మైనా గంగానదా గోదావరీ తీరమా? వాకింగ్ చేస్తూ జారిపడ్డాను. పైకి లాగండి. పుణ్యం ఉంటుంది'' నీరసంగా అన్నాడు వెంకట్రావు.

“అయ్యో.. స్నానం చేసి మడిబట్టలతో శుచిగా స్వామివారికి మేలుకొలుపు పాడుదామని ఆల యానికి వెళ్తున్నాం. ఇపుడు నిన్ను తాకితే మహా పాపం చుట్టుకుంటుంది నాయనా. స్వామివారిని మేల్కొలిపి ఎవరినైనా తీసుకుని వస్తాం. అందాకా కాస్త సహనం వహించునాయనా'' అన్నాడో పూజారి.

“ఓరి మీ మేలుకొలుపు మండిపోనూ.. సాటి మనిషి కొనప్రాణంతో విలవిల లాడుతుంటే ఇపుడు స్వామి వారిని నిద్రలేపుతామంటారేం టయ్యా స్వామీ.. నీటి ప్రమాణం పెరుగుతున్నది. మరో పది నిముషాలు గడిస్తే మునిగిపోతాను. పైకి లాగండయ్యా'' శక్తి కూడదీసుకుని అరి చాడు వెంకట్రావు.

అంతలో వాకింగ్ చేస్తూ అటువైపు వచ్చారు కొంతమంది. వెంకట్రావును పైకి లాగారు. కాలు మడతపడటంతో నిలబడలేకపోయాడు వెంక ట్రావు. ఆటోలో వెంకట్రావును ఎక్కించి ఇంటికి పంపించారు.

ఒళ్ళంతా బురద పులుముకుని ఆటోలో ఇంటి కొచ్చిన భర్తను చూసి కెవ్వుమంది సుందరి.

“ఇదేంటీ కంపు? ముక్కులు పగిలిపోతు న్నాయి. శ్రమదానం చేసి డ్రెయినేజీలు కడిగొస్తు న్నారా ఏంటి దరిద్రం?'' ముక్కు మూసుకుని అడిగింది.

“మున్సిపాలిటీ వారి మీద గుడ్డి నమ్మకంతో రోడ్డుమీద గుడ్డిగా నడుస్తూ మూతలేని మ్యాన్ హోల్లో నడ్డి విరిగేట్లు పడ్డాను. అమ్మా... అబ్బా... కాలు నడవనివ్వ డంలేదు.'' మూలి గాడు వెంకట్రావు.

“ఉండండి...'' అని లోపలికెళ్ళి రెండు బక్కెట్ల నీళ్ళు తెచ్చి వెంక ట్రావు నెత్తిన గుమ్మరించింది సుందరి.

“ఖర్మ.. ఖర్మ... మొన్న నడుం విరి గింది... నేడు కాలు విరిగింది.. రేపేం విరుగు తుందో... ఇకాపండి మీ వాకింగులు.'' అరిచింది.

“అవు. నీ అప్రాచ్యపు మాటలు.. ముందు లోప లకు పద'' కోపంగా అన్నాడు వెంకట్రావు.

“కాళ్ళకు ఎక్స్‌రే తీసి పాదంలో ఎముక పక్కకు జరిగినట్లు నిర్ధారించాడు డాక్టరు. బ్యాండేజీలు దిట్టంగా వేసి నెల రోజులు కాలు కదపవద్దని సలహా ఇచ్చి నాలుగువేలు గుంజాడు డాక్టర్.

నెల రోజుల తరువాత-

“రేపట్నుంచీ పూర్తిగా తెల్లవారిన తరువాత వాకింగ్ మొదలు పెడతాను.'' అన్నాడు వెంక ట్రావు.

“మీకింకా బుద్ధి వచ్చినట్లులేదు. వాకింగొద్దు నా శ్రాద్ధం వద్దు. ఇంట్లోనే కూర్చుని కాళ్ళు చేతులు కాపాడుకోండి'' కోపంగా అన్నది సుందరి.

“ఒకటి రెండు దెబ్బలకే అలా భయపడితే ఎలా గోయ్? సుత్తిదెబ్బ పడిందని బంగారం బాధప డితే ఆభరణాలు తయారౌతాయా?'' నవ్వాడు వెంకట్రావు.

మర్నాడు ఉదయం ఆరుగంటలకు బయల్దే రాడు. రోడ్డుపక్కన నడిస్తే ఏ గుంటలో పడతాన అనుకుని రోడ్డు మధ్య నడుస్తున్నాడు. కాసేప నడిచిన తరువాత ఎదురునుంచి ఓ లారీ బ్రహ్మ రాక్షసిలా దూసుకు రావడం గమనించాడు. దానికి దారివ్వామని ఎడమవైపు తప్పుకున్నాడు. ఆ కంగారులో వెనుకవైపు నుంచి రివ్వున దూస కొస్తున్న ఆటోను గమనించలేదు. ఆటో వెంకట్రా వును ఫుట్‌బాల్‌ను తన్నినట్లు తన్నడం, వెంక ట్రావు పక్కనున్న కయ్యలో పడటం క్షణంలో జ గిపోయింది. దారిన పోతున్న ధర్మాత్ములు వెంక ట్రావును రిక్షాలో ఎక్కించి కొంత పుణ్యం సంపా దించుకున్నారు.

“ఛీ.. ఛీ.. వాకింగంటూ వెళ్ళేటపుడు, నడుచు కుంటూ వెళ్ళడమే కానీ ఏ ఒక్కసారీ నడుసు తిరిగి కొంపకు చేరింది లేదు. మీకు సేవ చెయ్యలేక నా ప్రాణాలు పోతున్నాయి. ఇక మీరు వాకింగన్నారంటే విడాకులిచ్చి మా పుట్టింటికెళ్ పోతాను. ఏ వాకింగూ చెయ్యకపోయినా షుగ జబ్బుతో మా బామ్మ తొంభై ఏళ్ళు బ్రతికిం ఆయువు మూడిందాకా ప్రతివాడూ బ్రతుకు తాడు.'' శోకాలు పెట్టింది సుందరి.

“ఏ దుర్ముహూర్తంలో ఆ దుర్మార్గుడు వాకింగ్ చెయ్యమని సలహా ఇచ్చాడోకానీ వాకింగ్ మన అచ్చిరాలేదు. వెధవ షుగరు పెరిగితే పెరిగిం తగ్గితే తగ్గింది. ఇక ఛస్తే ఛ.. చచ్చిందాకా వాకిం చెయ్యను'' చెంపలు గట్టిగా వాయించుకున్నా వెంకట్రావు.

